రాసినవాళ్లూ లేకపోలేదు ఈ కదంబంలో. అయితే ఇందులో ఎవరూ ఏ జెండాలూ ఎగరేసినట్లు కనపడదు. కైదండలనెత్తి సరాసరి నిశ్చింతగా ప్రయాణం చేసే మనకు ఏ జెండా అంద ఎందుకు? రాగ బంధంలో యావజ్జగత్తును కట్టివేయగలం. అప్పుడు అంతా కలిసి కట్టుగా శాంతిని సాధించుకోనూ గలం.

కీర్తికి రుచిమంతమైన సుప్రభాత సమయాన ఆశాపక్షించలాల్ని కదలిస్తూ ఘంటలు మనదాకా వస్తున్నాయి. ఇదిగిదిగో ఉదయ ఘంటలు, ఇదిగిదిగో హృదయ ఘంటలు.

5—12—53 సంపాదకులు

తెలంగాణా రచయితల సంఘం

హైదరాబాదు.

# లంపటం

చిల్లర భావనారాయణరావు

నిశాదేవి దిసమొలతో
రాక్షసంగా బంధించింది,
గ్రసి తోష్ణరుధిరపానం
కసితీరా కావించింది.
విడుపలేక బడలిపోయి
వెట్టిచూపులుచూచే నా కళ్లల్లోకి
తొంగిచూచింది వేగు చుక్క
ఉషస్సుందరి ముక్కు పుడక।
తూరుపు సముద్రం బాలుడు
బంగారు తండ్రి భానుడు
నా కనుల వేయి మహోదయాల
నగ్నసత్యం కురిసినా
నిశినీడల వ్యసనంతో
నీరసించిన నాతో
అది అంతా విప్లవమని
అన్నది నా చిన్నది.........

ఎవడో కొత్తరకం మేటి వైద్యుడు
ఏదో కొత్తరకపు ఔషధం వాడివుండాలి.

లేంది ఇన్నాళ్ల నల్లమందు మత్తు
ఇంత త్వరగా విడిపోవడం సులభమా !
ఏమైతేం వెళ్లి చూచిరావడం మంచిది ;
మేల్కొన్న మనిషిని చూడ్డానికి వెళుతున్నాను.

---

# క్షుభితపథయాత్ర

సోమసుందర్

మెతుకు వెదకి స్రుక్కినాను,
బ్రతుకు తెరువు కానలేను ;
బరువు మోయలేదు మేను
కరువు చెరువు నీదలేను.

ఆశల తేనెల సోనలు
కారిచి పుష్పాదుల రాల్చి,
రేకులూడ్చి తొడిమపీడి
నేలపడిన పూవు నేను.

పురోగమన మాగినచో
తిరోగమనమె తగయిక

నీ గమ్యము పైనిచూడిక
నెకినితరము నిలిపినప్పుడె
అంధకార బంధురమో
పందినమో నీదుదారి

నీ సుందర స్వప్నాలకు
నిమిష. నిమిష మునకు నీవు
శక్తి ధారపోసినసవి
సాక్షాత్కారము నిక్కము.

ఊహాలు. పోహాలు గాని
ఉజ్జ్వల స్వప్నాలు గాని
ఎడారి జీవన మేటికి ?
ఏటికి ఆ వెదగు బ్రదుకు ?

తుచ్ఛ కామముల కన్నను
మార కాంక్షవె ఎప్పుడు
నింగిపైకి నెత్తునోయి
నిసువీకిటి హాలహంద

అపజయాల కడలినీవు
అంబుధవై క్రుంగిపోకు
అపజయాల మూలము నీ
అజ్ఞతలోనె కల దెరుగుము

36 వి. శశాంక

నయా జమానా 85

37. బులుసు–జీ–ప్రకాష్

సముద్ర ఘోష 88

38. కనకమేడల

పాము పాట 91

39. భాగి

మహా రాత్రి 92

నాడు నేడు 174

40. రాజేశ్వరీరాణి

బలివితర్ది 95

41. చిల్లర భావనారాయణరావు

లంపటం 101

42. కవిరాజమూర్తి

ఏకల 112

43. కనపర్తి లక్ష్మీనర్సయ్య

కాళరాత్రి 115

44. మాదిరాజు రంగారావు

పొలిమేరలు 116

5 గర్రెపల్లి సత్యనారాయణ

ఆకాంక్ష 121

6. సంపత్కుమార

చీకటి బొమ్మలు 123

